# సూపర్ డీలక్స్ ★

రచన :
శ్రీ శశిశ్రీ

పార్థసారధికి బదిలీ అయింది. ఆర్టీసీ డిపార్టుమెంటు వర్క్సు మేనేజరుగా బదిలీ అయిపోతున్న సందర్భంగా వూర్లో వాళ్ళంతా అతనికి వీడ్కోలు సభను ఏర్పాటు చేసినారు. ఈ ఏరియానుంచి బదిలీ అయిపోయినా ఆ ఏరియాలోకూడ అతను మరచిపోకుండ మంచి వీడ్కోలు సభను ఏర్పాటు చేసినారు. ఈ ఆలోచన ముందుగా వర్కుషాపులో అతని చేతిమీదుగా వుద్యోగాల్లో దిగబడిన అరనూటమంది వర్కర్సుకు కలిగింది. అట్టపట్టి యిట్టపట్టి ఎలాగయితేనేం వీడ్కోలు సభను టౌన్ హాల్ లోనే ఏర్పాటు చేసినారు.

ఆ వూర్లో అంతవరకు తెలియని జనానికికూడ ఫలానా మనిషి వర్క్సు మేనేజరుగా వుండి, పోతున్నాడని అవగాహన అయింది. నాటి వీడ్కోలు సభను ప్రిసైడ్ చేయడానికి కలెక్టరుగారు వూళ్ళోలేని కారణంగా డి. ఆర్. వో.గారిని ఆస్థానంలో కూర్చొబెట్టినారు. అతను మనవాడు కాడు, అంటే తెలుగువాడు కాడని అర్థం. అయినా అతను కూర్చుండే కుర్చీని చూసి గౌరవించి కుర్చీ యిచ్చినారు. డిపార్టుమెంటు తరపున కొందరూ, వర్కర్స్ యూనియన్ తరపున కొందరూ, పబ్లిక్ తరపున కొందరూ పాల్గొని, కనబడిన తెలుగు పదాన్నల్లా ప్రయోగాత్మకంగా వారు అతన్ని పొగడి వొదిలినారు.

దీన్తో వర్క్సు మేనేజరు కొన్ని సార్లు గుండీలు వూడి ఛాతీవిశాలంగా విశాలాంధ్ర అయింది. హృదయం కరిగి పన్నీరులా కాకపోయినా బుగ్గేరులా ప్రవహించిందంటే అతిశయోక్తి కాదు. మొహం సెవెన్టీ ఎమ్. ఎమ్. కంటే అటూయిటూ వికసించి, దరహాసించింది. ఈ సుఖావస్థలో గంటన్నర కాలం లిక్కీ ఫైవ్ సిగార్ నుసి అయ్యేంత త్వరగా అయిందంటే నమ్మాల్సిందే! డి. ఆర్. వో. తన ప్రసంగంలో తెగించి తెలుగు ఉరుదులో పాటు సమంగా మిశ్రంగా మాట్లాడినా మన తెలుగు సోదరులకు దోషం దేశమంత కానరాకపోగా - అసలు మన తెలుగు భాషే యింత అని పూరుకున్నారు.

వీడ్కోలు సభలో ఎన్నో విధాల పూలహారాలతో కవితలతో, పంచరత్నాలతో శతవిధాల అతన్ని సత్కరించి వొదలినారు. వుండే వుండబోయే జన్మలకంతా యీ వూరి జనాన్ని మరచిపోవడమంటూ జరగదని, గట్టి కాంక్రీట్టు హామీని యిచ్చాడు. ఆ వీడ్కోలు సభలో ఎన్నో దినాల్నుంచి మైకు అవకాశం దొరకని కవి పుంగవులకు సంక్రాంతి పండుగ జరుపుకున్నంత సంబరం కలిగింది.

ఎలాగైతేనేం రాత్రి పదిన్నరకు డి. ఆర్. వో. గారి సున్నితమైన ప్రేవులు దీనంగా పేదవాని ఆకల్లాంటిదేదో లోలోన ఆందోళన ఆరంభించగా వక్తోత్తమ శిఖామణులకు మూడేసి నిముషాల్లో మాట్లాడేదేదో మాట్లాడండని ఆదేశించి సభను సంపూర్ణమనిపించారు.

మరుసటి దినం రిలీవ్ ఆర్డర్ ఉంచుకుని పోయేవేళ విడివిడిగా జతలు జతలుగా ముఠాలుగా వొచ్చి, ప్రాంతీయతను సూరిపోసి భవిషత్కాలలో రక్షించమని ఆయనాలు తెల్పి సెలవు పుచ్చుకున్నారు. వీరంతా ఆంధ్రమాత పుత్రులు-మంజుల మధుపాత్రులు, వర్తమాన యువకిశోరులు-ప్రస్తుత నిరుద్యోగులు.

పార్థసారధి తన విశ్వరూపాన్ని అందరికీ చూపి, అభయం యిచ్చి రైలుపెట్టెలో కూర్చున్నాడు. ఊహాల్లో వెళ్ళేవూరు-వాళ్ళతీరు - తన ప్రవర్తన తర్వాత తీసుకుని రావాల్సిన సుఖకరమైన క్రమశిక్షణం బుర్రలో రైల్తో పాటు పోక కొంచెం నెమ్మదిగా తూచి ఆలోచనలకు గురౌతున్నాయ్.

తనలాంటి అధికారి ఆలోచనా తరంగాల్లో అధికారమనే నావకు చేపల్లా అడ్డు తగిలిన నల్లులకు, దోమలకు తర్వాత రైల్వే డిపార్టుమెంటు వారిమీద కోపం తారాజువ్వలా ఎగిసింది. వెంటనే లెటర్ టు-ది-ఎడిటర్ కు రాసిపారేయాలని తీర్మానించుకున్నాడు. రాను రాను రైల్వే డిపార్టుమెంటు నిర్లక్షం వైఖరి మితిమీరిపోతూంది, తప్పక లెటర్ టుది ఎడిటర్ కు రాస్తేగానీ, రాస్కేల్స్ కు బుద్ధి రాదు. వెంటనే పెన్ను అందుకున్నాడు. కాగితం కోసం తడుముకున్నాడు. అది సూట్కేసులో వుందని, అందుకోడానికి లేచి, సూట్కేసు లాగబోయి, అది కాస్త బరువుగా వుండడంతో చేజారి నిద్రపోతున్న

మరో యువకుని కాలిపై పడింది. పళ్ళెర్రజేసుకుంటూ లేచిన ఆ పెరిగిన గడ్డం యువకున్ని చూసి, ముందు భయపడినాడు. అతను బుద్ధి లేదూ కళ్ళు లేవూ అని యితరత్రా తిట్టిన తర్వాత కొద్దిసేపు వూరుకుండిపోయాడు.

వెంటనే ఏదో గుర్తుకొచ్చి ఆ పెరిగిన గడ్డం యువకుని టికెట్ అడిగి, లేదని తెల్సినాక నిరుద్యోగి అని తెల్సినాక కోపం ఉప్పెనలా ముంచుకొచ్చింది.

దేశంలో చదువు సంస్కారం వుండికూడ యిటువంటి అవినీతికి పాల్పడిన దొంగ రాస్కెల్సును కాల్చిపారేయాలి. వీడబ్బసొత్తు అయినట్లుగా ఫస్టుక్లాసు కంపార్టుమెంటులో టికెట్టు లేకుండ, దొంగతనంగా ప్రయాణించడమూ, పైగా అధికారి అయిన తన్ను గుర్తించకపోగా టికెట్టు కొన్న తనని - సభ్యతా సంస్కారం వూనుకున్న తనని అంతలావాటి తెలుగు బూతులు తిట్టాడా వుండు వీనికత చెప్తాననుకున్నాడు. వెంటనే డీసెంట్ అండ్ డిగ్నిఫైడ్ లాంగ్వేజ్ ఇంగ్లీషులో అనర్గళంగా భాషాపటిమ వుట్టిపడునట్లు తెగడి టికెట్టు లేకుండ అదీ ఫస్టుక్లాసు కంపార్టుమెంటులో ఎందుకు ప్రయాణిస్తున్నావని నిలదీశాడు.

నిరుద్యోగి అతని భాషా చాతుర్యానికి నీరుకారి, అదే భాషలో_తను నిరుద్యోగిననీ, ఉద్యోగాన్వేషణలో నిరంతర విషాదపాత్ర తనదనీ, మామూలు కంపార్టుమెంటులో చోటు దొరక్క తొందరకు యీ కంపార్టుమెంటులో ఎక్కాననీ, పేదరికం చెడ్డదనీ, టికెట్టు కొనుగోలు శక్తి లేదని మూడు రోజులనుంచి పస్తని చెప్పినాడు.

దొంగ రాస్కెల్సు వెధవ వేషాలువేసి పబ్లిక్‌ని ఫూల్స్‌చేసి దోచాలని యీ వేషాలు వేస్తున్నారని బెదిరించాడు_దొంగవని నిందించాడు.

ఆ నిరుద్యోగికి బుద్ధునికి చెట్టుకింద జ్ఞానోదయం కల్గినట్లుగా అతనికి ఆ ఫస్టుక్లాసు కంపార్టుమెంటులో గొప్ప ఆలోచన కలిగింది. అంతే! వికటంగా నవ్వాడు. గుర్రుగా వాడిగా ఆకలిగా అసహ్యకరంగా చూశాడు. తను యింతవరకు దొంగను కాడనీ, పరిస్థితి యింత దిగజార్చిందనీ, అదీ యిప్పట్నుంచే ఆరంభం అయిందనీ, మొదటి బోణిగా నీ పర్సు సూట్కేసు యివ్వమనీ లేకుంటే దవడ చిన్న మార్పును చేసి స్థానభ్రష్టం చేయాల్సి వుంటుందని హెచ్చరించాడు.

పార్థసారధి అనుకోని సంఘటనకు చకితుడయ్యాడు. ఏంచేయాలో పాలుపోలేదు. చిన్నగా తమాయించుకుని, ఏవో తీపి మాటలు చెప్పి వాడినుంచి తప్పించుకోవాలనుకున్నాడు. కానీ, అతని ఆటలు సాగనివ్వడు నిరుద్యోగి. తన్ని సూట్కేసూ పర్సూ లాక్కొని ప్రక్క స్టేషన్‌లో హుందాగా పార్థసారధి కూలింగ్ గ్లాసెస్ పెట్టుకుని కంపార్టుమెంట్నుంచి క్రిందకు వేగంగా అడుగుపెట్టాడు కొత్త జీవితంలోనికి.

అదే స్టేషన్‌లో పార్థసారధీ దిగి, తన కథ చెప్పుకుని రిపోర్టు యిచ్చి ప్రయాణం కొనసాగించాడు. వెధవ నల్లులు, దోమలు యింత పన్జేశాయ్. అవి తిట్టకుండా వుండివుంటే రైల్వే వాళ్ళమీద రిపోర్టును లెటర్ టు ది ఎడిటర్‌కు రాయాలనే ఆలోచనా వచ్చేది కాదు. ఇంత రాద్ధాంతం జరిగేదికాదు. ఇకనైన మించిపోయిందేమీ లేదు. ఈ విషయాన్నంతా లెటర్‌టుది ఎడిటర్‌కు రాసే తీరాలి, కానీ పెన్ను...హా...ఎంతపని జరిగింది.

దిగుల్తో రాత్రంతా శివరాత్రి జాగరణచేసి గమ్యం చేరుకున్నాడు.

ఉద్యోగానికి జాయినింగు రిపోర్టు యిచ్చి దాదాపు ఉద్యోగంలో దిగబడ్డాడు. పాలల్లో నీళ్ళలా అందరితో ఫ్రీగా మూకాగలిగినాడు. అధికారులంతా ఎవరెక్కడి వారైనా వర్గస్వభావరీత్య ఒకే స్వభావాన్ని కలిగివున్న కారంగా కల్సిపోయాడు, ఫ్యామిలీని రప్పించుకున్నాడు.

ఒకటి, రెండు, మూడు, నాలుగు, అయిదు, ఆరు నెలలు గడిచిపోయినవి. వర్క్‌షాపులో ఖాళీలు పడ్డాయ్. వర్క్స్ మేనేజరుకు అధికారం ద్రవ్యరూంలో పరపరలాడాల్సిన సువర్ణావకాశం వచ్చింది.

తన ఏరియా వాళ్ళను తన అనుయాయులను అడిగి ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజ్ ద్వార అక్కడ్నుంచి యిక్కడికి బదిలీ చేయించుకుని ఆయా వుద్యోగాల్లో తనవాళ్ళను చల్లగా దింపేసుకున్నాడు.

స్థానికుల నోళ్ళలో దుమ్ము పడింది. అసలు కత తెల్సింది. అందరూ సమిష్టిగా కల్సి కరపత్రాన్ని వేసినారు. 'పార్థసారధి అవినీతి కాండ' అనేసుందరమైన శీర్షికతో ఐదువేల కరపత్రాలు జనాల్లో పంచినారు.

కరపత్రం ప్రభుత్వం దృష్టికి వచ్చింది, వచ్చింది




మా స్టూడియో ప్రతినిధి ఎ. ఆర్. రామప్రసాద్.

★★★

## 'అందగాడు'

కౌముది అధినేత శ్రీ యం. యస్. రెడ్డి, కమలహాసన్, శ్రీదేవి, సీమ కాంబినేషన్‌తో నిర్మిస్తున్న భారీ వర్ణ చిత్రం 'అందగాడు' చివరి షెడ్యూలుకు ముస్తాబవుతోంది. ఈ చిత్రానికి దర్శకత్వం నిర్వహిస్తుండిన ప్రముఖ దర్శకుడు శ్రీ టి. ఎన్. బాలు హఠాత్తుగా మరణించటంచేత ఆ దర్శకత్వ స్థానంలోకి నటుడు కమలహాసన్ ఊరికే దర్శకత్వ భారాన్ని కూడా చేపట్టారు. ఈ చిత్రంలో ప్రధాన పాత్ర నటిస్తున్న కమలహాసన్ తొలిసారిగా తాను స్వయంగా పాట పాడటం, దర్శకత్వం నిర్వహించటం యివన్నీ 'అందగాడు'కి ప్రత్యేకాకర్షణలు కాగలవనటంలో అతిశయోక్తి లేదు.

ఇప్పటికి మూడు వంతులు నిర్మాణం పూర్తయిన 'అందగాడు' వర్ణచిత్రంలో రావుగోపాలరావు, అల్లు రామలింగయ్య, కాంతారావ్, పి. ఆర్. వరలక్ష్మి, విజయలక్ష్మి మున్నగు నటీనటులందరూ కూడా నటిస్తున్నారు. టి. ఎన్. బాలు సృష్టించిన ఈ చిత్రకథకు దత్తాత్రేయ శర్మ సంభాషణలను లిఖించారు. పాటలు: ఆరుద్ర, వీటూరి; సంగీతం: ఇలయరాజా, కెమెరా: విశ్వనాథ్.

ఊటి ప్రకృతి అందాలతో, శ్రోతలను తన్మయానంద పరచే మధురమైన పాటలతో, ఎదను పులకింపజేసే నృత్యాలతో శోభాయమానంగా ముస్తాబవుతోన్న ఈ 'అందగాడు' చిత్రాన్ని విజయదశమినాటికి విడుదల చేయాలని ఈ చిత్ర నిర్మాత శ్రీ యం. యస్. రెడ్డిగారు సంకల్పించారు.

* * *

## 'గంధర్వ కన్య'

నిర్మాత-దర్శకుడు శ్రీ బి. విఠల ఆచార్య విఠల్ ప్రొడక్షన్స్ బేనర్ క్రింద నవరసభరితంగా రూపొందించిన వర్ణచిత్రం 'గంధర్వ కన్య'

నరసింహరాజు, ప్రభ, జయమాలిని, మంజుభార్గవి, శివకుమారి, రాజనాల, త్యాగరాజు, మిక్కిలినేని, ముక్కామల, సారథి, రాజారెడ్డి ప్రభృతులు ఈ చిత్రంలో నటించారు. కెమెరా: హెచ్. యస్. వేణు, మాటలు: జి. కె. మూర్తి, కర్పూరపు ఆంజనేయులు, మాయామంత్రాలు, పరకాయ ప్రవేశాలు, భయంకర క్రూరమృగాల పోరాటాలు నిండిన ఈ చిత్రంలో అనుక్షణం ప్రజాహృదయాన్ని ఆకట్టుకోగల చిత్ర విచిత్రమైన సన్నివేశాలు ఎదురవుతాయి.

* * *

## 'మహాశక్తి'

గంధర్వుని ప్రేమించిన అప్సరస తిలోత్తమ విధివశాత్తున ఇంద్రుని కోపశాపానికి గురై భూలోకంలో జటాధరి మాంత్రికురాలి కుమార్తె లాలసగా పుట్టింది. జనసంచారంలేని అడవిలో భయంకరమైన బేతాళ గుహలో పెరిగిన అందాల సుందరి లాలస ఒకరోజున తన చెలి సరసతో కూడి బయటి ప్రపంచాన్ని చూడాలన్న కాంక్షతో ప్రయాణమైంది. అలా దేశ సంచారం చేస్తూ వెళుతున్న వారికి ఒక నగరంలో రాజనర్తకి మదనమంజరి ప్రదర్శింపబోవు నృత్యపోటీ వార్త తెలిసి, తిలకించాలనే కుతూహలంతో రాజదర్బారులోకి ప్రవేశించారు. నృత్యపోటీకి సవాల్ చేస్తున్న మదనమంజరితో లాలస సవాల్‌ను ఎదుర్కొంటూ పోటీ నృత్యానికి దిగింది. మహారాజులు, సామంతులు, మంత్రులు, పురప్రజలు విస్మయం చెందేలా వారిరువురి నృత్యపోటీ మెరుపులా మెరిసింది.

'ఝుణ-ఝుణ మని మువ్వలే
సర్వజతులూ-లయగతులూ మేళవించగా

---

కాబట్టి ఏదో ఒకటి చేయాలి కాబట్టి. సంజాయిషీని కోరింది.

పార్థసారథికి ప్రభుత్వం అంటే ఎవరనే ప్రశ్న ఉదయించి-తనలాంటి వాళ్ళే అన్న సమాధానం మెరిసి, మరి తనకు అన్యాయం జరగడానికి వీల్లేదనే కచ్చితమైన నమ్మకంతో హైదరాబాదు సూపర్ డిలక్స్‌లో బయలుదేరాడు.